# కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి
- విజయం తర్వాత ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించాలి



**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిగతా 2లో..



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం 22, ఏప్రిల్ 2026









# అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులు



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:**
అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీపై ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.

మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి.జయశంకర్, జి.వాసుదేవులు, సిహెచ్ సాంబశివారెడ్డి, ఖాజా అహ్మద్ ఫహీముద్దీన్, యం. దాస్, కే. దైవాదీనం, వై. చంద్రశేఖర్ రెడ్డి, కె. బజరంగ్ ప్రసాద్,ఎన్. బాలరాజులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువా సమర్పించారు.

నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మల్లేశం, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు ఉన్నారు.

# పక్కాగా జనగణన

- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
జనగణన- 2027లో వివరాలను తప్పులు లేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలన్నారు. డిజిటల్ సర్వేపై అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. గత సర్వేల్లో పాల్గొన్న సిబ్బంది అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని తెలిపారు. రెండవ దశ ఫిబ్రవరి 2027లో వ్యక్తులవారీగా సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. అధికారులు ప్రతి కుటుంబం వివరాలు పక్కగా మిగతా 2లో..



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

2లో..

కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

# చివరి గింజ వరకూ కొంటాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**
మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నాయినోనిపల్లి మరియు హన్వాడ గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "చివరి గింజ వరకూ కొంటాం" అంటూ రైతులకు భరోసా ఇచ్చారు. రైతే రాజు అని, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మిగతా 2లో..



# రాహుల్ గాంధీ స్థానం కోసం రేవంత్ రెడ్డి తాపత్రయం

### మహిళా బిల్లును అడ్డుకుని కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ తప్పు చేశాయి

### రేవంత్ రెడ్డి, స్టాలిన్‌లపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్థానాన్ని ఆక్రమించాలని తాపత్రయపడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అందులో బాగంగానే డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని అన్నారు. జమిలి ఎన్నికలొస్తే తెలంగాణలోనూ బీజేపీ విజయం తథ్యమని రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. మంగళవారం కరీంనగర్ లో మీడియాతో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుపై బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, స్టాలిన్ లపై మండిపడ్డారు.

డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను అడ్డుకుని ఏదో గొప్ప పని చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ప్రజలంతా రేవంత్ ను చీదరించుకుంటున్నారనే సంగతి మర్చిపోయారు. కనీసం ఇంటెలిజెన్స్ నుండి సమాచారం తెప్పించుకుంటే బాగుండేది. ఇవేవీ లేకుండా రాహుల్ గాంధీ స్థానంలో రేవంత్ రెడ్డి కూర్చోవాలని తాపత్రయపడుతున్నారు. ఎందుకంటే రాహుల్ గాంధీని ప్రజలు లీడర్ గా అంగీకరించడం లేదు. ఆ స్థానంలోకి రావాలని తహతహ లాడుతున్నారు.

మహిళా బిల్లును అడ్డుకుని రేవంత్ రెడ్డి, స్టాలిన్ సహా విపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయి. కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, ఎన్సీపీ పార్టీల దృష్టిలో మహిళలంటే సోనియా, ప్రియాంకగాంధీ, డింపుల్ యాదవ్, కనిమొళి, సుప్రియా సూలే మాత్రమే. వాళ్లకు పదవులు, సీట్లు ఇస్తే మహిళలందరికీ న్యాయం జరిగినట్లేనని అనుకుంటున్నారు. అందుకే సాధారణ మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తానంటే అడ్డుకోవడం లేదు. ఎందుకంటే సాధారణ మహిళలకు చట్టసభల్లోకి వస్తే. వారసత్వ



కుటుంబ పార్టీల పునాదులు కదిలిపోతాయనే భయం పట్టుకుంది. అందుకే అడుగడుగునా అడ్డుకుంటున్నారు.

దేశంలో 52 కోట్ల జనాభా ఉన్నప్పుడు 543 పార్లమెంట్ సీట్లు ఉండాలని నిర్ణయించారు. నేటికీ అదే కొనసాగుతోంది. దేశ జనాబా 140 కోట్లు దాటిన నేపథ్యంలో ఎంపీ సీట్ల సంఖ్యను 816 ఎంపీ సీట్లు చేయాలని మోదీ నిర్ణయించారు. జనాభా లెక్కలతో సీట్లు కేటాయిస్తే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని మోదీ గ్రహించి ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచి ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాలని బిల్లును పెట్టారు. దీంతోపాటు అస్తవ్యస్తంగా ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు క్రమబద్ధీకరించాలని నిర్ణయించి పార్లమెంట్ లో డీలిమిటేషన్ బిల్లు పెడితే. అడ్డుకుని రేవంత్, స్టాలిన్ సహా కుటుంబ పార్టీలు దక్షిణాదికి తీరని అన్యాయం చేశారు.

పార్లమెంట్ లో గంట సేపు సమయమిస్తే.ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతూ డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతామని అమిత్ షా చెప్పారు. తద్వారా దక్షిణాదికి న్యాయం చేస్తామని చెబితే. అడ్డుకున్నది ఎవరు కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ, ఎన్సీపీ పార్టీలే కదా

# కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు. ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ మేధస్సు ఉన్నాయని వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటితోనే ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మంచి కళాశాలలో సీటు పొందేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని తెలిపారు. మంచి విద్యా సంస్థల్లో చదవడం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలు, జీవన శైలీలు తెలుసుకునే అవకాశం ఉంటుందని ఎప్పుడూ తక్కువగా భావించకూడదని సూచించారు. కష్టపడి పనిచేస్తూ మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. విజయం సాధించిన వారిలో మేధస్సు, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు కష్టపడే స్వభావమనే మూడు ముఖ్య లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఒకసారి విజయం సాధించిన తరువాత అక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు.

విద్యార్థులు ఎల్లప్పుడూ మంచి పరిజ్ఞానాన్ని సాధించే దిశగా కృషి చేస్తే విజయం సహజంగా వస్తుందని వైఫల్యాలు మనల్ని ఆపకూడదని చెప్పారు. జీవితం అనేది సవాళ్లతో నిండినదని వాటిని ఎలా అధిగమిస్తామన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. కష్టాల ద్వారా వచ్చిన ఫలితాలు మరింత విలువైనవని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులను తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని ప్రోత్సహించారు. ప్రతి విద్యార్థిని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని, వాటి సాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. కొంతమంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి కృషి చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఇకపై విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని ఆ పరీక్షలలో మూడు గంటల సమయం ఎంతో కీలకమని, ముందుగానే సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కే.రవిబాబు కెజిబివి సోషల్ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ బిసి వెల్ఫేర్ ఆర్జేసీ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ అంబేద్కర్ కళాశాల మోడల్ కాలేజీ ఎస్ఓలు సంబంధిత అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకూ కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, రైతులు తమ పంటలను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందించడంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతుల ఆర్థిక భారం తగ్గించేందుకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి ఉపశమనం కల్పించామని తెలిపారు. 'రైతు బంధు' పథకం ద్వారా పెట్టుబడి సహాయం అందిస్తున్నామని, కౌలు రైతుల కోసం 'ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా' పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రైతు సంక్షేమ చర్యలు కీలకమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవి దృష్ట్యా చల్లటి తాగునీరు,



విశ్రాంతి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గన్నీ బస్తాలు సమృద్ధిగా సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు సులభంగా తమ ధాన్యం విక్రయించుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, నవనీత, యాదిరెడ్డి, సర్పంచ్లు బొట్టు శ్రీను, శ్రీను నాయక్, ఇస్నాతి సుధాకర్, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, తిరుపతయ్య, షబ్బీర్ హుస్సేన్, మోహన్, క్రిష్ణ, ఎం.నర్సింహులు, వెంకటయ్య, బొక్కి రాములు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా జనగణన

(మొదటి పేజీ తరువాయి)

సేకరించి నమోదు చేయాలని సూచించారు. అందరు వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. జనగణను సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లు బాధ్యత విధంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ నిబంధనలు పాటిస్తూ సర్వే పూర్తి చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ఇద్దరి అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు.. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు..

### గ్రామ సర్పంచ్ వేముల అనుష

**వలిగొండ/ అక్షిత న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాదులని సర్పంచ్ వేముల అనూష అన్నారు.వలిగొండ మండలంలోని పులిగిల్ల అంగన్వాడీ కేంద్రం 1, గోలిగూడెం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వేముల అనూష హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ హాజరై అక్షరభ్యాసం పూర్తి చేసుకున్న ఐదేళ్ల లోపు పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడమే గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యత అని వివరించారు.సందర్భంగా తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు గ్రేడ్లు ప్రకటించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లలో ప్లే స్కూల్ విద్యను మరింత బలోపేతం చేయాలని టీచర్లకు సూచించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్లే స్కూల్ కోసం అంగన్వాడీ కేంద్రాలలో



చేర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వలిగొండ సెక్టార్ సూపర్వైజర్ గోద ధనమ్మ , వార్డు మెంబర్ పిన్నింటి ఉమారాణి, అంగన్వాడి టీచర్లు బంధారపు మహేశ్వరి, వై .పుణ్యవతి, బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మండలం మర్రికుంట తండా గ్రామానికి చెందిన వంటరి వృద్ధురాలు బానోతు సత్తెమ్మ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజువారీగా పనికి వెళ్లారు. ఆమె ఇంట్లో ఇద్యుత్ సర్క్యూట్ తో ఇల్లు, ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు, దుస్తులు, నగదు రూపాయలు 25 వేల రూపాయలు దగ్ధమైనాయి. నిరుపేద కుటుంబానికి సత్తెమ్మ ఇల్లు తో పాటు వస్తువులు కాలిపోవడంతో బాధితురాలికి నిత్యవసర సరుకులు నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ఆ గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు తిరుమలగిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజిత్ పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ



పరిశీలనలో గ్రామ సర్పంచ్ బానోతు రోజా లక్ష్మణ్ నాయక్, ఉపసర్పంచ్ సంధ్య శ్రీనివాస్, గ్రామ పెద్దలు భాస్కర్, రందన్ నాయక్, హరీష్, దేవా, తదితరులు ఉన్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే

# గ్రామాల అభివృద్ధి

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**

కొండాపూర్ గ్రామంలో రూ. 58 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.

నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ గ్రామంలో రూ.58 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఇందులో రూ. 10 లక్షలతో ఎస్ హెచ్ జి వి ఓ భవన నిర్మాణానికీ, రూ. 10 లక్షలతో ఎస్ హెచ్ జి వి ఓ భవన వర్క్ షెడ్ నిర్మాణానికి, రూ.18 లక్షలతో ఎంపీపీస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, రూ. 20 లక్షలతో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు రాజేందర్, రణధీర్, గ్రామ సర్పంచ్ ఎర్రగోల్ల ముత్తవ్వ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట మండల బేడ బుడగ జంగం కమిటీ నాయకులు ఎల్లప్ప ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు



తీసుకున్న జర్నలిస్ట్ ధనుష్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో కప్పి శుభాకాంక్షలు తెలి పారు. భవిష్యత్తు లో మరెన్నో పదవులు అవార్డులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు ఎల్లప్ప, గణేష్, శంకర్, శివ, మన్యంకొండ, జంగీర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాతాలకుంట వద్ద సీతారామ ప్రాజెక్ట్‌పై

# మంత్రి తుమ్మల సమీక్ష

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండల పరిధిలోని యాతాలకుంట గ్రామం వద్ద ఉమ్మడిఖమ్మంజిల్లానుసాగునీటిలో సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు టన్నెల్ పనులు పరిశీలించి, అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొంటారు. ఈరోజు ఉదయం 11:30 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుంది అని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.



# చోరికి గురైన 100 సెల్ ఫోన్ల రికవరీ

- పన్నెండు లక్షల రూపాయల విలువ గల ఫోన్లను బాధితులకు అందజేత
- ఇప్పటి వరకు రెండు కోట్ల యాభై ఆరు లక్షల, ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను బాధితులకు అప్పగించిన నిర్మల్ పోలీసులు
- మొబైల్ ఫోన్ పోయిన, చోరీకి గురైనా www.ceir.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలి.
- సెకండ్ హ్యాండ్ మొబైల్స్‌లో చోరీ ముఠాలను గుర్తించాలి
- పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశం



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశానుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సి ఈ ఐ ఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి 100 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 100 మొబైల్ ఫోన్లు (పన్నెండు లక్షల రూపాయల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ... మొబైల్ వినియోగదారులతో మాట్లాడుతూ మొబైల్స్ ఎలా పోగొట్టుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు.కావున వినియోగ దారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఈ సందర్భంగా మొబైల్ పోగొట్టుకున్న వినియోగ దారులు, ఫోన్ దొరికినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2135ఫోన్లు (సుమారుగా రెండు కోట్ల యాభై ఆరు లక్షల, ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు.

సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.వినియోగ దారులు,సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు.

సిఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ అభినందించారు.

# ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలి

### హెల్మెట్ వినియోగంపై వీడియో చేసిన వ్యక్తిని సన్మానం

### జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** హెల్మెట్ వినియోగంపై అవగాహన కోసం వీడియోలో నటించిన చిన్నారులకు జిల్లా ఎస్పీ నరసింహ మిఠాయిలు పంచి అభినందించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సందర్భంగా రోడ్డు భద్రతపై వీడియో రూపొందించి రోడ్డు ప్రమాదాల నివారణ భాగస్వామ్యం కావాలని పోలీసు శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట పట్టణం జమ్మిగడ్డకు చెందిన కిరాణా దుకాణం నిర్వాహకులు నాగరాజు హెల్మెట్ వినియోగశీపై అవగాహన వీడియో రూపొందించారు.ఈ అవగాహన వీడియో నందు నటించిన చిన్నారులు యశస్వి,వర్ష, సుశాంత్,రవిలకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మిఠాయిలు శు



భాకాంక్షలు తెలిపారు.ఈ వీడియో నందు హెల్మెట్ ధరించక పోవడం వల్ల జరిగే ప్రమాదాన్ని చిన్నారులు చక్కగా ప్రదర్శించారని, ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి,పోలీసు అధికారులు ఉన్నారు.

## దివంగత న్యాయవాది మాధవరెడ్డికి మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఘన నివాళి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** స్థానిక కోర్టు సముదాయంలోని మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత న్యాయవాది, విద్యావేత్త పాశం మాధవరెడ్డి సంతాప సభ మంగళవారం నిర్వహించారు. ముందుగా ప్రిన్సిప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ లు మాధవరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన సంతాప సభలో మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య మాట్లాడుతూ ఎంఏ, ఎల్ఎల్బి పూర్తి చేసి, ఇంగ్లీష్ లెక్చరర్గా, సుధా హైస్కూల్ వ్యవస్థాపకులుగా విద్యారంగంలో విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాద వృత్తిలోనూ ఆయన క్రమశిక్షణతో మెలిగేవారని గుర్తు చేసుకున్నారు. సీనియర్, జూనియర్, మహిళ



న్యాయవాదులు మంద సైదులు, మేక కుమార్ రెడ్డి, నేతి సత్యనారాయణ, టి.రాములు, ఇసారం కరుణాకర్,డి.రాజశేఖర్ నాయక్, వై.చంద్రశేఖర్ రెడ్డిలు మాధవరెడ్డి తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం న్యాయవాద లోకానికి విద్యా రంగానికి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు.





# సంక్షేమ వసతి గృహాల సమస్యలపై నివేదికలు అందించాలి

### వేసవి సెలవులలో వసతి గృహాలలో ఉన్న రిపేర్లను పరిష్కరించాలి

### ఇమాంపేట కేజీవిబి స్కూల్‌లో రిపేర్ల కోసం తక్షణమే రూ.50 వేలు విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సూర్యాపేటలోని కేజీవిబిని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెస్ కమిటీలు సక్రమంగా రిజిస్టర్ మెంటెయిన్ చేయాలని,రోజు వారీగా స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందని,మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో పాటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో రిపేర్లను గుర్తించి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.రిపేర్ల కోసం నివేదికను అందించాలని తెలిపారు.గతంలో కంటే ప్రస్తుతం వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు.వేసవి సెలవుల నేపథ్యంలో వసతి గృహాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వసతి గృహాలలో రెగ్యులర్ గా పేరెంట్స్,టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థుల సమస్యలపై చర్చించుకోవాలని సూచించారు.. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం వంట శాల,స్టోర్ గదులను,లివింగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.కేజీవిబిలో ఫ్యాన్లు,మైనర్ రిపేర్ల కోసం కలెక్టర్ తక్షణమే అవైలబుల్ నిధుల నుండి రూ.50 వేలు అందించారు.అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిబేట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్,ఎస్ఓ నారాయణమ్మ,జిసిడిఓ పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హాష్ అయిల్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

### - కోట్ల విలువ గల హాష్ ఆయిల్ స్వాధీనం

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో ఎప్పుడు లేని తొలిసారిగా భారీ స్థాయిలో హాష్ ఆయిల్ (గంజాయి మొక్కల నుండి తీసిన నూనె) స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠాలోని నలుగురు సభ్యులను వరంగల్ డ్రగ్ కంట్రోల్, క్యాట్ పార్టీ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు సంయుక్తంగా కలసి అరెస్టు చేసారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 2 కోట్ల 50లక్షల విలువ గల హాష్ ఆయిల్‌తో రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. హంటల్ సన్ను (23), సువ్వపల్లి గ్రామం,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం, 2.హంటల్ సన్యాసి (23), రేకపల్లి,,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం, 3. కండెల చిన్నబాబు (56), దారకొండ గ్రామం,గూడెం మండలం, అల్లూరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 4.కృష్ణా హంటల్ (56),రేకపల్లి,,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రానికి చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో నిందితుడు కిలో పాండు ప్రస్తుతం పరారీ వున్నాడన్నారు.

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను తెలియజేస్తూ పట్టుబడిన నిందితులందరు పరిచయస్తులు కాగా, ఇందులో ప్రధాన నిందితుడు హంటల్ సన్ను తన స్వగ్రామంలో గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని మిగితా నిందితుల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకుని జల్సాలకు చేసేవారు. కాని నిందితులకు గంజాయి విక్రయాలలతో వచ్చే డబ్బు వారి జల్సాలకు సరిపోకపోవడంతో ప్రధాన నిందితుడు గంజాయి మొక్కల నుండి హాష్ అయిల్‌ను తయారు చేసే మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో వున్న కిలో పాండు నిందితుడితో పరిచయం కావడంతో, పాండు ఇచ్చిన సూచనల మేరకు ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గంజాయి మొక్కలను పెంపకం చేపట్టిన అనంతరం, నిందితుడు పాండు తీసుకవచ్చిన పరికరం ద్వారా ఈ ముఠా సభ్యులు గంజాయి మొక్కలను ద్వారా 40కిలోల హాష్ అయిల్‌ను సేకరించారు. ఈ విధంగాంగా తయారు చేసిన హాష్ అయిల్‌లో 20కిలోల హాష్ అయిల్‌ను పాండు తను తీసుకోగా, మిగితా 20కిలోల హాష్ అయిల్‌ను కిలో చొప్పున ప్యాకెట్లలో భద్రపర్చి పట్టుబడిన నిందితడులందరు ఐదు కిలోల చొప్పున హాష్ అయిల్‌ను తీసుకోని ముంబాయిలో విక్రయించేందుకు ఆంధ్రప్రదేశ్ తుని రైల్వే స్టేషన్ నుండి ఈ నెల 19 తేది అర్ధరాత్రి కోనార్క్ రైలులో బయలు దేరారు.

వరంగల్ రైల్వేలో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నట్లుగా ముఠా అనుమానం రావడంతో ఈ ముఠా సభ్యులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో




నిన్నటి రోజు దిగిన నిందితులు ఈ రోజు ఉదయం ముంబాయి వేళ్ళేందుకు ఈ ముఠా సభ్యులు ఈ రోజు ఉదయం వరంగల్ బస్టాండ్ వద్ద వున్న రైల్వే గూడ్స్ షెడ్ పరిసరాల్లో అనుమాస్పదంగా తిరుగున్నాట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు వెళ్ళి నిందితులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారివద్ద హాష్ అయిల్‌ను గుర్తించిన పోలీసులు నిందితులను అరెస్టు చేసిన 20కిలోల హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

పెద్ద ఎత్తున హాష్ అయిల్‌తో పాటు నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, వరంగల్ ఏఎప్పీ శుభం, ఏసిపి లు జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, డ్రగ్ కంట్రోల్ టీం ఇన్స్‌స్పెక్టర్ వై.సతీష్,ఇంతేజార్‌గంజ్ ఇన్స్‌స్పెక్టర్ షూకూర్, ఎస్.ఐలు సందీప్, తేజ ఆర్.ఎస్.ఐలు ఏ.పూర్ణ చందర్ రెడ్డి,కె.మనోజ్ రెడ్డి, ఎల్.లింగారావు,క్యాట్ పార్టీ ఏ.ఆర్.ఏ.ఎస్.ఐలు వి.సుబ్బిరామి రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ళు బాల రాజు, కె.శ్రీరాములు, యం.డి రబ్బానీ, ఆర్.రాజ్‌కుమార్‌తో పాటు ఇంతేజార్‌గంజ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



# 60 మంది లబ్ధిదారులకు రూ.60,06,960/- కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్


**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకూడదనే మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడమే కాంగ్రెస్ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు మంగళవారం కార్యాలయంలో వేముల పల్లి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 60,06,960 రూపాయల విలువ గల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సహాయం అందిస్తోందని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా, పార్టీలక తీతంగా అర్హులందరికీ అందజేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో తహసీల్దార్లు పావని సరోజ, హేమలత, ఎంపిడిఓలు జితేందర్ రెడ్డి, సర్పంచ్ లు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# పారదర్శకమైన సేవలు

### - జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా లోని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సందర్శించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు..ఈ సందర్భంగా "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్టేషన్






ప్రాంగణ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అలాగే స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావ్, చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

**జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు.**

**విద్యార్థులను అభినందించిన రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి**

**కోదాడ అక్షిత ప్రతినిధి:** జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది.ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో





1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ ఈడబ్ల్యూఎస్ 431, చింతకాయల కార్తీక్1489 ఓ బి సి, బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంతరెడ్డి తెలిపారు.దేశ వ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో సరైన శిక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి అధ్యాపకుల మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు బంగారుమయం కావాలి

**లక్ష్యం, ప్రణాళికతో ముందుకు సాగాలి**

**టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** పిల్లల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే చిన్నప్పటి నుంచే లక్ష్యాన్నినిర్ణయించి,ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం విశ్వశాంతి విద్యాలయంలో 9వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఇవ్వగలిగే మొదటి గొప్ప బహుమతి "టెన్త్ క్లాస్ మెమో" అని, అది అత్యుత్తమంగా ఉండేలా ఇప్పటి నుంచే కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు







పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ పెట్టి, ఉపాధ్యాయులతో తరచూ సంప్రదించాలని అన్నారు. అలాగే విద్యా ర్థులను సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉంచాలని సూచించారు. మంచి స్నేహం మంచి ఫలితాలకు దారితీస్తుందని, అందువల్ల పిల్లల స్నేహితులపై కూడా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల చదువు, పెంపకంపై శ్రద్ధ పెడితే వారి భవిష్యత్తు తప్పకుండా బంగారుమయం అవుతుందని ఆయన అన్నారు.

### విద్యార్థి తండ్రికి సన్మానం

విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ప్రేమ్‌కుమార్ తండ్రి జగన్నాథం శ్రీనివాసరావు ఇటీవల జరిగిన సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డ్ కౌన్సిలర్‌గా ఎన్నికైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం సన్మానం చేసింది.

మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో యాజమాన్యం , సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులుకలిసిశ్రీనివాసరావును శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి స్వీట్లు అందజేశారు.





## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**కోదాడ అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసె లా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌళిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రలు, టార్ఫలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలను వచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయంలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విదంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన సమ్మెకు

# యంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు...

**- యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

**శేరిలింగంపల్లి (అక్షిత ప్రతినిధి):**

22-4-2026 అర్ధరాత్రి నుంచి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్మికుల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెలోకి వెళ్ళడానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి కారణం అని సమ్మె కు సంపూర్ణ మద్దతు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ద్వంద్వ విధానాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు



తెలంగాణ సాధన ఉద్యమం లో సకల జనుల సమ్మెలో ఆర్ టి సి కార్మిక వర్గం యొక్క పాత్ర అమోఘం అని ఆ లాంటి పోరాట వర్గం యొక్క డిమాండ్లను సానుభూతి తో ప్రభుత్వమే చొరవ తీసుకుని పరిష్కారం చూపకుండా సమ్మె కు వెళ్ళే విదంగా నియంతృత్వం గా వ్యవహరించటం కనీస ప్రజాస్వామిక చర్య కాదు గత 10 సంవత్సరాల బి ఆర్ యస్ పాలనలో ఆర్ టి సి సమ్మె లు రోజుల తరబడి సాగి ఆ ప్రభుత్వం యొక్క నియంత వైఖరి వలన ఆర్ టి సి కార్మికులు గుండెలు ఆగి చనిపోయిన చరిత్ర ముమ్మందు ఉంది కావున కాంగ్రెస్ ప్రభుత్వం మొండికి పోకుండా సమ్మె నివారణ కు కార్మికుల తో తక్షణమే చర్చలు జరుపాలని, డిమాండ్సును పరిష్కారం చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. 1) ఆర్ టి సి ని ప్రభుత్వ రంగ సంస్థగా ప్రకటించి తక్షణమే విలీన ప్రక్రియ ను పూర్తి చేయాలి. 2) ఆర్ టి సి లో యూనియన్ల పునరుద్ధరణ చేసి తక్షణమే ఎన్నికలు ప్రజాస్వామ్య పద్దతుల్లో నిర్వహించాలి. 3) వేతన సవరణ, పిఆర్సీ బకాయిలు, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి. 4) ఆర్ టి సిలో ఎలక్ట్రానిక్ బస్సులు పెంచటాన్ని తక్షణమే ఉపసంహరణ చేయాలి.వీటితో పాటు కార్మికులు పెట్టిన డిమాండ్ లను మానవతా కోణంలో పరిష్కారం చేయాలని, సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో జయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** జేఈఈ మెయిన్స్ లో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించినట్లు కళాశాల కరస్పాం




డెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నుండి 5 విద్యార్థులు 99 పైన పర్సంటేజ్ 26 గురు విద్యార్థులు 90 ఆపైన 74 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు.

కళాశాలకు చెందిన ఎన్.సాయి రిత్విక్ 99.55,జి శ్రీనిక 99.43, ఎస్.ఆశువర్ధన్ 99.36,ఎం.రితిన్ శెట్టి 99.23, సి హెచ్.శివకుమార్ 99.09,షేక్ నేహా98.68,డి.సిరి 97.16,ఎండి.హాదియా 96.96, జి.వంశీ 96.09,జి.హర్షిత 95.92, వి.గౌతమ్ కుమార్ 95.71 పర్సంటేజ్ సాధించారని తెలిపారు.ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో 115,563,862,963 లతో పాటు 5000లోపు 10 ర్యాంకులు, 10000లోపు 18 ర్యాంకులు సాధించాలని తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కృషిచేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్,డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు.

# సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**మర్రికుంట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో క్రికెట్, హాకీ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభం**

**సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్ పోటీలను పరిశీలించిన కలెక్టర్**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని, అందుకే ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు టాలెంట్ ఫెస్ట్ నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మర్రి కుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హాకీ క్రికెట్ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ఈరోజు నుండి ప్రారంభమై ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి కలెక్టర్ పాఠశాల వంటగదిని పరిశీలించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలన్నారు. వంటగదిలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, మెస్




కమిటీకి చెందిన విద్యార్థులు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నారా లేదా అన్న విషయంపై విచారణ చేశారు. అలాగే సంక్షేమ వారోత్సవాల భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను పరిశీలించారు.

విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, పాఠశాల సిబ్బంది, అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటురంగారావుకు ఇచ్చిన ఎన్ఐఏ నోటీసును వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఆపాలి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర బి జె పి, ఆర్ ఎస్ ఎస్ ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ( ఎన్ఐఏ) పెట్టిన దేశద్రోహం, ఉపా, తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మీద పెట్టిన అక్రమ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సత్తుపల్లిలో నీలం రామచంద్రయ్య భవన్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలోపత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ,బి జె పి, ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అధినేతలైన మోడీ అమిత్ షా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపెడుతూ,ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కలిగివున్నాడని ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్ర కేసులను పెడుతున్నారని, నోటీసులను ఇస్తున్నారని ఆయన విమర్శించారు.

బి జె పి, ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద చర్యలు, మారణకాండలను ప్రశ్నించి, వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచి వేస్తున్నందుకు,తుడిచిపెడుతున్నందుకు, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరస్తున్నందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని ఆయన విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతెన్ను లను ప్రజలకు వివరించి,చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైల్ లో బంధించటానికి పూనుకున్నదని ఆయన విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా,వరవరరావు, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీద్,హర గోపాల్, విమలక్క,గాదె ఇన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం,దేశద్రోహం కేసులను మోపిందనీ ప్రజా ఉద్యమాలకు బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని ఆయన తెలిపారు.

హత్రాస్ లో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే,న్యూస్‌ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉపా కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్ర ప్రజాస్వామికమైనదనివిమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ విప్లవ పార్టీఆధ్వర్యలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారని తెలిపారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి, కుట్ర పద్ధతులలో నోటీసులను బనాయిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఉద్యమకారులను చూసి, దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని ఆయన విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంగానీ పోటు రంగారావు హింసకువ్యతిరేకమని, చట్టబద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనీ, ఇటువంటి ఉద్యమాలను కూడా కేంద్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతులలో, దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కల్గి ఉన్నాడనేటు వంటి కుట్రపూరితమైన, అక్రమంగా నోటిసులను తక్షణమే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.

లేకుంటే జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ అధర్మంగా యుద్ధం చేయటం, ఆయిల్ సంపద మీద ఆధిపత్యం కోసమేనని ఆయన విమర్శించారు. నెలలు తరబడి ఇరాన్ ని ధ్వంసం చేయడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమైనదని. ఇరాన్ మీద చేస్తున్న అధర్మయుద్ధం ఫలితంగా ప్రపంచ దేశాలలో అధిక ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ద్వంద విధానాలను అనుసరిస్తూ పరోక్షంగా అమెరికా ఇజ్రాయిల్ కు తోడ్పాటు అందిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఎప్పటికైనా అంతర్జాతీయ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి జోక్యంతో అమెరికా ఇజ్రాయిల్ యొక్క దూకొడుకు కళ్లెం వేయాలని యుద్ధాన్ని ఆపాలని ఆయన కోరారు . అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్లపూడి రాము, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జి.లలిత సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ.ఎంకన్న, డివిజన్ నాయకులు గంటా శ్రీను, అమర్లపూడి శరత్, బీరెల్లి లాజర్, కే.పుల్లారావు, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.శ్రీనివాసరావు,బీ.సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# మే 1వ తేదీన అక్రిడిటేషన్ల జారీకి చర్యలు

**జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ కె.హరిత**

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందడంలో తమ వంతు పాత్ర పోషిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ పరిష్కరించడంలో భాగస్వాములు అవుతున్న పాత్రికేయులకు మే 1వ తేదీ నుండి అక్రిడిటేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జైలు శిక్ష

**కాజిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న**

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, రాయల ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ సూచనల మేరకు, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పర్యవేక్షణలో, కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పదకొండు మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో నలుగురికి మొతాదు కు మించి మద్యం సేవించరాని వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా,నలుగురు వ్యక్తులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు. మేజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# సహృదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థికి ఘన సన్మానం

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామానికి చెందిన మిద్దె శారద కొండయ్య కూతురు మిద్దె కోమల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతు 909 మార్కులు సాధించడం పట్ల సహృదయ సేవాసమితి ఆధ్వర్యంలో



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గుంత మౌనిక స్వీట్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి, కొత్తకోట కౌన్సిలర్ ముంత మంజుల రామకృష్ణ యాదవ్, నాటవెల్లి మాజీ సర్పంచ్ ఎద్దుల లావణ్య నాగేష్, మాజీ ఎంపీటీసీ పాలెం మైబు, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ యాదగిరి, శాంతా భాస్కర్ రెడ్డి, ప్రతిమ కృష్ణారెడ్డి, సునీత లక్ష్మీకాంత్ యాదవ్, సుధాకర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యువకులు క్రీడల్లో రాణించాలి

**కెఎమ్ పిఎల్ టోర్ని విజేతలకు బహుమతులు అందజేత**

**హాజరైన వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**
యువకులు క్రీడల్లో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని డి.ఎస్.పి వెంకటేశ్వరరావు అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లో కెఎమ్ పిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్ని నిర్వహించారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి అయన ముఖ్యతులుగా హాజరై విజేతలకు నగదు, ట్రోఫీని అందజేశారు. కొత్తకోట, మదనాపురం మండలలకు సంబందించి మొత్తం 12 జట్లు పోటీపడగా కొత్తకోట నైట్ రైడర్స్ టీం, మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన డేర్ డెవిల్స్ టీం ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ పోటీలో దుప్పల్లి డేర్ డెవిల్స్ జట్టు నైట్ రైడర్స్ జట్టును ఓడించి విజేతగా నిలిచింది. విజేతలకు లక్ష రూపాయల నగదు, షీల్డ్, రన్నర్ విజేతలకు 50 వేలు నగదు, షీల్డ్ ను డిఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన వారు ఎక్కడ తప్పు జరిగిందో సరి చేసుకొని ముందుకు వెళ్లాలని, గెలిచినా వారు గర్వంతో ఉండకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంబాబు, ఎస్సై శివానంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, నిర్వాహకులు మునగారి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లవి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కౌన్సిలర్లు బోయోజ్, సుధారెడ్డి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**తలసేమియా వ్యాధి నివారణకు ప్రజల్లో అవగాహన అత్యవసరం**

**తలసేమియాపై ఎయిడ్స్ తరహాలో విస్తృత ప్రచారం చేపట్టాలి**

**తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్**



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
మే 8న ప్రపంచ తలసేమియా దినోత్స వాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు, కార్య క్రమాలు నిర్వహించాలని తలసే మియా వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. భారత దేశంలో, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి గిరిజన ప్రాంతాలలో తలసేమియా వ్యాధి రోజురోజుకు పెరుగుతున్నందున దీనిని అరికట్టడం అత్యవసరమని ఆయన తెలిపారు.

ఈ వ్యాధి నియంత్రణలో ప్రభుత్వాల పాత్ర కీలకమని, తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు, వాల్ పోస్టర్లు, హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాల తరహాలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని జిల్లా, మండల స్థాయిలలో ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు భాగస్వామ్యం అయ్యేలా ర్యాలీలు, ఊరేగింపులు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. మే 8న ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించడంతో పాటు, ఈ వ్యాధి నియంత్రణకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు.

# జేఈఈ -మెయిన్ 2026లో అఖండ ఫలితాలు సాధించిన స్టెమ్‌స్పార్క్ కాలేజ్ విద్యార్థులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ- మెయిన్ 2026 ఫలితాలలో అల్ ఇండియా 393వ ర్యాంక్ సాధించి మొదటి బ్యాచ్‌తోనే సంచలన విజయాలతో ప్రభంజనం సృష్టించటం జరిగింది.

ఐఐటీ నిట్ వంటి ప్రతిష్ఠాత్మక సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ 75 మంది పరిమిత విద్యార్దులతో మొదటి ప్రయత్నంలోనే మొదటి బ్యాచ్‌తో ప్రతిష్ఠాత్మక జేఈఈ మెయిన్ -2026 ఫలితాలలో అఖండ విజయాలను సాధించింది. బి.అవినాష్ అల్ ఇండియా 393వ ర్యాంకు, జి.అంజలి (2055) బి.జ్ఞానశ్రీ (3069) సి.హెచ్ వెంకట సాయి పవన్ (6843) ఆర్ సాయిచరణ్(11927) బి ప్రవీణ్ (12198) జి.నాగకార్తికేయ (17246) జి.పావణి (18554)తో పాటు 13 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాధించారు. ఈ అభినందన కార్యక్రమములో స్టెమ్‌స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసామాన్య ఫలితాలను సాధించామని తెలియజేస్తూ అల్ ఇండియా 393వ ర్యాంక్ సాధించిన బి అవినాష్ మరియు అడ్వాన్స్‌కు అర్హత సాధించిన విద్యార్దులను అభినందించారు. పరిమిత విద్యార్ధులతో అపరిమిత ఐఐటి యన్ఐటి ర్యాంకులను సాధించి తల్లిదండ్రుల ఆశయాలు విద్యార్థుల లక్ష్యాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ నిరంతర పర్యవేక్షణ అద్భుత ప్రణాళికలతో ఒత్తిడి లేకుండా ప్రతి స్టూడెంట్‌ను విజయతీరాలకు చేర్చుటకు అకుంఠిత దీక్షతో కృషి చేస్తామని తెలియజేసి విద్యార్థులకు, జేఈఈ మెయిన్ అడ్వాన్స్ టీమ్‌కు అభినందనలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గోని విద్యార్థిని విద్యార్థులను అభినందిచారు.

# భువనగిరిలో ట్రాఫిక్ అస్తవ్యస్తం.. ఫుట్‌పాత్‌లు ఆక్రమణ

**భువనగిరి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా అదుపుతప్పింది**

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో:**
భువనగిరి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా అదుపు తప్పింది. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల సంఖ్యకు సరైన నియంత్రణ లేకపోవడంతో పట్టణంలో రోడ్లు నిండా వాహనాలే కనిపిస్తున్నాయి. ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, చౌరస్తాలు ఎక్కడ చూసినా ట్రాఫిక్ రద్దీ తారస్థాయికి చేరుకుంది. ప్రిన్స్ కార్నర్ చౌరస్తా, బస్టాండ్ పరిసర ప్రాంతాలు, వినాయక చౌరస్తా, ఏరియా హాస్పిటల్ పరిసర ప్రాంతాలు, గంజ్ ఏరియా, జిల్లా కోర్టు దగ్గర చాల చోట్ల వాహనాలను రోడ్ల మీదే నిలుపుతుంటారు. దీంతో రోడ్డుపై ప్రయాణం చేసే వాహనాలు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

**రోడ్లపైనే పార్కింగ్.. ట్రాఫిక్కు అంతరాయం...**

భువనగిరి పట్టణంలోని ముఖ్య రోడ్లపై వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపివేయడం వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వ్యాపార కేంద్రాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకు ల వద్ద పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలు లేకపోవడం, ఉన్నవాటిని వినియోగించకపోవడంతో రోడ్లపైనే వాహనాలు నిలిపివేస్తున్నారు. దీంతో వాహనాలను రోడ్లపైనే నిలిపివేయడంతో తరచూ ట్రాఫిక్ జాములు ఏర్పడుతున్నాయి. ఈ ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

**ఫుట్‌పాత్‌లు ఆక్రమణ పాదచారులకు ఇబ్బందులు...**

పట్టణంలో ఫుట్పాత్లు పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయి. దుకాణ దారులు తమ వ్యాపారాలను ఫుట్పాత్లపై విస్తరించడంతో పాదచారులు రోడ్లపైనే నడవాల్సి వస్తోంది. దీంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు ఇదే రోడ్ల మీద ప్రయాణించే మున్సిపల్ అధికారులు యథేచ్ఛగా ఫుట్ పాత్ లు ఆక్రమిస్తున్న కూడా వాటిని పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం అర్థం అవడం లేదు.

**సెల్లార్లను పార్కింగ్గా వాడని పరిస్థితి..**

భవనాల నిర్మాణంలో పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన సెల్లార్లను వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. షాపులు, గోదాములు, కార్యాలయాలుగా మార్చి వాడటం వల్ల వాహనాలు బయట రోడ్లపైనే నిలిపివేయాల్సి వస్తోంది. దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. భువనగిరి కేంద్రంలో సెల్లార్లను పార్కింగ్ కేంద్రాలుగా మార్చకుండా వ్యాపార కేంద్రాలుగా వినియోగిస్తున్న కూడా మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు ఆరోపణలు




వినిపిస్తున్నాయి.

**నిద్రావస్థలో అధికారులు......... ప్రజల్లో ఆగ్రహం..**

ట్రాఫిక్ సమస్యలు, ఆక్రమణలు, పార్కింగ్ అవ్యవస్థలపై సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో పరిస్థితి మరింత దిగజారిందని స్థానికులు చెబుతున్నారు.

ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక రాయగిరి చౌరస్తాలో సైతం షాపుల నిర్వాహకులు యదేచ్ఛగా రోడ్డును ఆక్రమించేస్తున్నారు. రోడ్లను ఆక్రమిస్తూ వారి వారి వ్యాపార నిర్వహణ కోసం ఉపయోగిస్తున్నారు. ఈ రోడ్డు ఆక్రమణలు ప్రతిరోజు కళ్ళముందే కనిపిస్తున్న కూడా అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం ఉండడం లేదు.

**తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిమాండ్...**

ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై అక్రమ పార్కింగ్ను నియంత్రించడంతో పాటు, ఫుట్పాత్లను ఆక్రమణల నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. సెల్లార్లను తప్పనిసరిగా పార్కింగ్కే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని సూచిస్తున్నారు. లేదంటే భువనగిరిలో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఖమ్మంలో గుజరాతీ పటేల్స్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరంలో గుజరాతి పటేల్ సమాజం యొక్క కమ్యూనిటీ హాల్ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రిబ్బన్ కట్ చేసి కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంఘం యొక్క ప్రాముఖ్యత వీరి యొక్క జీవనశైలి గురించి మాట్లాడారు. ఖమ్మం నగరం లో వివిధ రకాల వ్యాపారాలు చాలా కష్టపడి చేశారు. ఇప్పటికీ ఈ సంఘ ప్రజలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండటానికి ఇష్టపడతారు.ఇంటి పెద్ద చెప్పిన మాట జవదాటరు మహిళలు కూడా ఇంటి కార్యకలాపాలు చూసుకుంటూ తమ చిన్న పిల్లలకు మంచి సంస్కారం నైతిక విలువలను నేర్పిస్తారు. ఇది వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని తెలిపారు.

ఖమ్మంలో అనేక ప్రాంతాలలో రోడ్ల విస్తీర్ణం ద్వారా అభివృద్ధి జరుగుతుందని ఏ ప్రాంతమైన స్థానిక ప్రజల అభీష్టం మేరకు రోడ్ల విస్తీర్ణ చేపడతానని తెలియజేశారు.ఈ రెండున్నర సంవత్సరాలలో అనేక ప్రాంతాల్లో రోడ్ల విస్తీర్ణ పనులు జరిగాయని రానున్న ఐదు సంవత్సరాలలో మరొకమారు ప్రజల కోరిక మేరకు, వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రశాంతమైనటువంటి స్వచ్ఛమైన ఖమ్మం దిశగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ త్రీ టౌన్ ప్రాంతంలో సుందరీకరమైన కేబుల్ బ్రిడ్జి అధునాతన వ్యవసాయ మార్కెట్ అదేవిధంగా ఖమ్మంలో ఖిల్లా పై రోపువే ఏర్పాటు చేయటం లాంటి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ వ్యక్తిని బెదిరించడం గాని బలవంతంగా గాని రోడ్డు విస్తరణ పనులు చేయలేదని స్థానిక ప్రజల అభిప్రాయం మేరకే అభివృద్ధి పనులు చేశానని తెలిపారు.ఈ యొక్క కమ్యూనిటీ హాల్ మా సమాజ ప్రజలకే కాకుండా అందరికీ ఉపయోగపడుతుందని అందుబాటులో ఉంటుందని వివరించారు.

ఈ కార్యక్రమానికి గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం జిల్లా కాంగ్రెస్





పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్ ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పాడిబండ్ల యుగంధర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ స్థానిక కార్పొరేటర్ యర్ర గోపి గుజరాతి సమాజ్ తరఫున ఛగన్ పటేల్ దినేష్ పటేల్ మొదలైన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిఎంఎస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన రాగం నాగేందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ జి.సృజన ఐఎఎస్‌ని సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించిన శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ లో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే ఫ్లైఓవర్ అభివృద్ధి వలన రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని.. కానీ ఈ ప్రాంతంలో గత 30 ఏళ్లుగా నివసిస్తునటువంటి పేద కుటుంబాలకు చెందినవారు ఉన్నందున వారిని దృష్టిలో పెట్టుకుని ఫ్లైఓవర్ పనులను 30 మీటర్ల వరకు మాత్రమే కుదించి భూసేకరణ చేపట్టి ఫ్లైఓవర్ నిర్మాణం ఏర్పాటు చేసి సౌకర్యవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని అలాగే తారానగర్ మార్కెట్ మెయిన్ రోడ్డు ను 80 ఫీట్ లకు కుదించి మెయిన్ రోడ్డు అభివృద్ధి పరచాలని కమిషనర్ కీ వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. సీఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన దృష్టి సారించిన్నట్లు మాజీ కార్పొరేటర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ఐకెపి సెంటర్ నిర్వహించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వ ఈ నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా సెంటర్లో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. హమాలీ ఖర్చు ఒక బస్తా కి 60 రూపాయలు స్తుతిని పోషకు వంద రూపాయలు వెయిటింగ్ చార్జి బస్తా కి రెండు రూపాయలు అమాలీలు 100 బస్తాలు కాంటా పెడితే దాంట్లోగా ఒక బస్తా హమాలీ లకు ఇస్తున్నారు. రైతుకు సుమారు 200 రూపాయలు అధనం భారం రైతు పైన ఎస్తున్నారు. కానీ ఐకెపి సెంటర్లో సిపిఎం పార్టీగా మేము చూసినప్పుడు మంచినీటి వసతు లేదు టెంట్లు లేవు కనీసం రైతు నిలబడుతుంది జాగలేక ఎండల్లో మాడిపోతావున్నారు. రైతులు ఇదంతా జరగటానికి సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఐకెపి సెంటర్లలో రైతును నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది సంబంధిత అధికారులు తక్షణమే ఐకెపి సెంటర్ ను సందర్శించి కొనుగోలు కొందరు వేగవంతం చేసి ఐకెపి కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూమని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య, సంబంధిత రైతులు రామ్ నాయక్, లాలు నాయక్, కొట్టే నాయక్, రాము, బిక్య తదితరులు పాల్గొన్నారు.

# తానూర్‌లో ఎస్టీ యూనియన్ మండల కమిటీ ఎన్నికలు

### రాథోడ్ సంతోష్ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎంపిక

### - గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని హామీ





**నిర్మల్ అక్షిత బ్యూరో:** షెడ్యూల్డ్ తెగల సంక్షేమ సంఘం-ఎస్టీ యూనియన్ (Regd. No. 794/2022) రాష్ట్ర అధ్యక్షుడు దేవదాస్ నాయక్ నూనావత్ (B.Tech, M.Tech, LLB, అడ్వకేట్-హైకోర్టు) ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో తానూర్ మండల కమిటీ ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలోని వినాయక దేవాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా గౌరవ వర్కింగ్ అధ్యక్షుడు రాథోడ్ రామరావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాదో దిలీప్ నాయక్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ జాదో ధన్రాజ్ నాయకత్వం వహించారు.




ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి తానూర్ మండల ఎస్టీ యూనియన్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా హిప్ నెల్లి తాండ సర్పంచ్ రాథోడ్ సంతోష్ ఎంపిక కాగా, ఉపాధ్యక్షుడిగా జాదూ సుభాష్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ జ్ఞానేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పవర్ మాణిక్, యూత్ ప్రెసిడెంట్‌గా రాథోడ్ అశోక్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.

ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రాథోడ్ ప్రకాష్, రాథోడ్ గణేష్, రాథోడ్ బాలాజీ, జాదవ్ రాజు, రాథోడ్ నారాయణ, రాథోడ్ దేవిదాస్, జాదో దాన్ సింగ్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ కాంతారావు, రాథోడ్ పాండురంగలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాథోడ్ రామరావ్, జాదో దిలీప్ నాయక్, జాదో ధన్రాజ్‌తో పాటు మాజీ సర్పంచ్ జాదో సురేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడి పనిచేస్తానని, గిరిజనులపై ఎక్కడైనా అన్యాయం జరిగినా దానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

### రామ బంటు హనుమాన్‌కి ఘనంగా ఆకు పూజ

### ఆంజనేయస్వామి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### గుడి చైర్మన్ జూకూరి అంజయ్య అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 193 వ మంగళవారంను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు అర్వపల్లి శ్రీనివాసరావు, హేమలత, మణికంఠ, లలిత కీర్తి, రోహిత్, కొత్త ప్రసాదరావు, సరస్వతి, మేడి భిక్షమయ్య, కొండ్లె.విజయలక్ష్మి ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులు డి. హనుమంతరావు,వి.కృష్ణమూర్తి,సెక్రటరీ తిరుపతయ్య, శిరీష, బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు,

పెద్దిశేషు,ఆకులపుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డిబి. సత్యం, వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా.శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



